విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 02 మార్చి 2024 8 పేజీలు

వణుకు పుట్టిస్తున్న రాజకీయ సర్వేలు

- టీడీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థిపై అభిప్రాయ సేకరణ
- రేపో ఎల్లుండో మాగుంట టీడీపీలో చేరిక

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. సర్వేల ఆధారంగా తెలుగుదేశం, వైకాపా పార్టీలు అభ్యర్థులను ప్రకటిస్తున్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి వైకాపాకు రాజీనామా చేసిన విషయం విధితమే. రేపో ఎల్లుండో తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సర్వేలు వైరల్ అవుతున్నాయి. చంద్రబాబు నాయుడు వాయిస్‌తో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట రాఘవరెడ్డి అయితే ఒకటి నొక్కండి, నోటా అయితే 2 నొక్కండి అంటూ వాయిస్ సర్వేలు అందరి ఫోన్‌లకు వస్తున్నాయి. సర్వేల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక జరుగుతున్నట్లు ఇప్పటికే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి అభ్యర్థులకు టిక్కెట్లు ఇస్తున్నట్లు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. దానిలో భాగంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లాలోని 8 నియోజకవర్గాలకు గాను ఏడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. వీరిలో జగన్మోహన్‌రెడ్డి అనేక మార్పులు చేర్పులు చేసిన విషయం విధితమే. యర్రగొండపాలెం ఎమ్మెల్యేగా ఉన్న సురేష్‌ను కొండేపీకి మార్చడం, మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని గిద్దలూరుకు మార్చడం, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును మార్కాపురంకు మార్చడం, కనిగిరి ఎమ్మెల్యే బుర్రాను కందుకూరుకు మార్చడం హనుమంతునిపాడు జడ్పీటీసీ దద్దాల నారాయణను కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం అదే విధంగా దర్శి నియోజకవర్గం నుంచి మద్దిశెట్టి వేణుగోపాల్‌ను పక్కనపెట్టి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి అవకాశం కల్పించడం సంతనూతలపాడు నియోజకవర్గం నుంచి స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబును కాదని బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రస్తుత మంత్రి మేరుగు నాగార్జునను ప్రకటించడం ఇవన్నీ సర్వేల ఆధారంగా చేసినట్లు జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఐప్యాక్ బృందం గత కొంతకాలంగా సర్వేలు చేసి అభ్యర్థుల మార్పు వలన గెలిచే అవకాశాలు ఉన్నాయని తేల్చి చెప్పడంతో వాటి ఆధారంగానే జగన్మోహన్‌రెడ్డి అభ్యర్థులను ఇటు అటు మార్చి ప్రకటించారు. అదే పనిలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఫాలో అవుతున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కలిసి తాడేపల్లిలో తెలుగుదేశం పార్టీ నుంచి 94 మంది జన సేన నుంచి ఐదుగురు ఎమ్మెల్యే అబ్యర్థులను ప్రకటించిన సందర్భంలో చంద్రబాబు నాయుడు ఇదే విషయాన్ని మిగతా 2 లో ...

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

పరీక్ష కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో జరుగుచున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సజావుగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేలా పటిష్టంగా అన్నీ ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఒంగోలు నగరంలోని నారాయణ జూనియర్ కళాశాలను సందర్శించి జరుగుచున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలను పరిశీలించారు. కళాశాలలో పరీక్షలు జరుగుచున్న అన్నీ రూములను పరిశీలించడంతో పాటు సీసీటీవీ కంట్రోల్ రూమును కూడా పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్, చీఫ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలను ఈ రోజు నుంచి మార్చి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో 69 పరీక్ష కేంద్రాల్లో 44,733 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరగుచుండగా, అందులో 21,570 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా, 23,163 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు ఉన్నారన్నారు. పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం మిగతా 2 లో ...

తుది శ్వాస వరకు
ప్రజా సేవలోనే ఉంటా

వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : నా తుది శ్వాస వరకు ప్రజా సేవలోనే ఉంటానని ఎవరికీ ఏకష్టం వచ్చినా తోడుంటానని టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్శి వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట, జనసేన టిడిపి జనబాట కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాపట్ల మండలం మహాత్మాజిపురం, కుక్కలవారిపాలెం, దరివాదకొత్తపాలెం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను మహిళలకు వివరించారు. అనంతరం తన గురించి వివరించే పుస్తకం చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆదరాభిమానాలతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు భారీ మెజారిటీతో విజయం సాధిస్తామన్నారు. నెల ముందే మిగతా 2 లో ...

జల్ జీవన్ మిషన్ నిధులతో రక్షిత తాగునీరు

- రూ.8 కోట్ల అభివృద్ధి పథకానికి శంకుస్థాపన
- గ్రామాలలో తాగునీటికై పైపులైన్ నిర్మాణం
- ఎంపీ మోపిదేవి

విశాలాంధ్ర - రేపల్లె : గ్రామీణ ప్రాంతాల ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పలు తాగునీటి పథకాలను అందిస్తుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ అన్నారు. మండలంలోని గంగిడిపాలెం పంచాయతీ మృత్యుంజయవారిపాలెం గ్రామంలో శుక్రవారం 8 కోట్ల వ్యయంతో 32 గ్రామాలకు జల జీవన్ మిషన్ ద్వారా నిర్మిస్తున్న వాటర్ పైపు లైన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి రక్షిత తాగునీరు అందించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల్‌జీవన్ మిషన్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఇంటింటికి కొళాయి కనెక్షన్‌ను ఇవ్వడం జరుగుతోందన్నారు. జల్‌జీవన్ మిషన్ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. గ్రామాలలో తాగునీరు అందించి ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడాలన్నారు. నీరు వృథా కాకుండా సంరక్షించి భావితరాలకు నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామీణ నీటి మౌలిక సదుపాయాలలో ప్రణాళిక రూపకల్పన, అమలుకు ప్రజలను, కమ్యూనిటీలను సమీకరించి భాగస్వాములు చేయడంలో ఈఎస్ఏలు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్లంబింగ్, విద్యుదీకరణ, నీటి నాణ్యత యాజమాన్యం, నీటి శుద్ధీకరణ, నిర్మాణం, నిర్వహణలకు అవసరమైన నైపుణ్యాలను కలిగిన మానవ వనరులను మెరుగుపరచాలన్నారు. సురక్షిత మంచినీటి అవసరం, లబ్ధిదారుల భాగస్వామ్యం అంశాల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈపూరి గణేష్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను సకాలంలో అధిగమించ దానికి ఇంప్లిమెంటేషన్ సపోర్ట్ ఏజెన్సీలు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలన్నారు. సురక్షిత మంచినీటి కొళాయిలను మొదట అన్ని గ్రామాల్లో గల సామాజిక భవనాలకు, పాఠశాలలకు, పంచాయతీ, అంగన్వాడీ భవనాలకు, ఆరోగ్య కేంద్రాలకు మొదటి ప్రాధాన్యత మిగతా 2 లో ...

తుది శ్వాస వరకు ప్రజా సేవలోనే ఉంటా

(మొదటిపేజీ తరువాయి)

టిడిపి జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు తనని ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. ఇంటింటికి తెలుగుదేశం మీ మాట నా బాట కార్యక్రమం లో భాగంగా ఇప్పటి వరకు నియోజకవర్గంలో సుమారు 2500 కిలోమీటర్లు నడిచి ప్రతి కుటుంబాన్ని పలకరించి, వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న భాధలు అడిగి తెలుసుకున్నా న్నారు. అధికారంలో ఉన్నా కూడా ఎప్పుడు మీకు సేవకుడిని లాగానే ఉంటానన్నారు. మీకు కష్టం వస్తే మీకు నేను తోడుగా ఉంటానన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి సంకీర్ణ ప్రభుత్వంలో బాపట్ల నియోజకవర్గంను మోడల్ నియోజకవర్గంగా చేసే బాధ్యత తనదన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని నరేంద్ర వర్మ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, జనసేన సైనికులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వేడి పుట్టిస్తున్న రాజకీయ సర్వేలు

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించారు. తన రాజకీయ జీవితంలో ఈ విధంగా సర్వేలు చేయించి స్టడీ చేయించి అభ్యర్థులను ప్రకటించడం తొలిసారి అని స్పష్టం చేశారు. గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక చేశామని, అనేక సర్వే రిపోర్టుల ఆధారంగానే ప్రకటించిన విషయం విధితమే. దీనిలో భాగంగానే ఒంగోలు ఎంపీ అభ్యర్థిపై కూడా పబ్లిక్ సర్వేతో పాటు ఇంటర్నల్ సర్వేలు చంద్రబాబునాయుడు చేయిస్తున్నారు. మాగుంట శ్రీనివాసరెడ్డి 2014 తెలుగుదేశం పార్టీలో చేరి 2019లో టీడీపీకి రాజీనామా చేసి వైకాపాలో చేరారు. మళ్లీ ఇప్పుడు 2024లో వైకాపాకు రాజీనామా చేశారు. తెలుగుదేశంలో మాగుంట శ్రీనివాసరెడ్డి తన తనయుడు రాఘవరెడ్డి చేరుతున్నట్లు సమాచారం. చంద్రబాబు నాయుడు ఐవీఆర్ఎస్ ద్వారా (ఫోన్) సర్వే చేస్తున్నారు. జిల్లాలో లక్షల మందికి ఫోన్లు వస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థిగా రాఘవరెడ్డిపై అభిప్రాయాన్ని కోరుతున్నారు. మొత్తం మీద సర్వేల ఆధారంగానే ఈ ఎన్నికల్లో అభ్యర్థుల భవిష్యత్తు ఆధారపడివుంది. సర్వేల్లో పాజిటివ్ రిపోర్ట్ వచ్చిన వారికే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని వైకాపా, టీడీపీ కల్పిస్తున్నాయి.

రక్షిత తాగునీరు

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వాలన్నారు. జిల్లాలో జలశక్తి అభియాన్ పథకం కింద నీటి సంరక్షణ పనులు చేపట్టి ఉపాధి కూలీలకు పనులు, పనిదినాలు కల్పించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటి కొళాయిని ఏర్పాటు చేసి జల్‌జీవన్ పథకం విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రేపల్లె రూరల్ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె వెంకయ్య బాబు ఎంపీటీసీ సభ్యులు వివిధ పంచాయతీ ప్రెసిడెంట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా అవసరమైన పోలీసు బందోబస్తు పటిష్టంగా చేపట్టడంతో పాటు పరీక్షా కేంద్రాలకు దగ్గరలో వున్న జిరాక్స్ సెంటర్స్ ను మూసివేయడం, పరీక్షకు హాజరగు విధ్యార్థులను క్షుణ్ణంగా చెక్ చేసి పరీక్షా కేంద్రాలకు అనుమతించడం వంటి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి హాల్లో ఇద్దరు ఇన్విజిలేటర్స్ వుండేలా చర్యలు తీసుకోవడం అలాగే, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని జిల్లా, రాష్ట్ర కంట్రోల్ రూములకు అనుసంధానం చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. పరీక్షలు అయ్యేంతవరకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వుంటూ అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టడం జరుగు తుందన్నారు. జిల్లా కలెక్టర్ వెంట నారాయణ కళాశాల చీఫ్ సూపరి ంటెండెంట్ మాధవరావు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రశాంతమైన వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పట్టణంలోని బాపట్ల జూనియర్ కళాశాల, సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల చుట్టూ ఉన్న పరిసరాలను, తీసుకున్న భద్రతా చర్యలు, పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించినారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపెరింటె ండెంట్స్, ఇతర అధికారులు అనుసరించవలసిన నిబంధనలపై పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో బయట వ్యక్తులు, అనుమానా స్పద వ్యక్తులు ఉండరాదన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకూడదన్నారు. తగిన ఎస్కార్ట్ తో ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో ప్రవేశించే విద్యార్థులు, ఇన్విజిలేటర్‌లను, ఇతర సిబ్బందిని తరువుగా తనిఖీ చేసి మొబైల్ ఫోన్‌లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు వారికి కేటాయించిన విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 18వ తేదీ వరకు జరుగుతాయని జిల్లాలో మొత్తం 35 పరీక్షా కేంద్రాలలో సుమారు 20,000 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్నారన్నారు. బాపట్ల పట్టణంలో మొత్తం 5 పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ షాపులను, ఇంటర్నెట్ సెంటర్లను మూగించడం జరిగిందన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. స్పెషల్ బ్రాంచ్ సీఐ వి.మల్లికార్జున రావు , బాపట్ల పట్టణ సీఐ శ్రీనివాసులు తదితరులున్నారు.

సూపర్ సిక్స్ పథకాలు టీడీపీ విజయానికి బాటలు

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: మండల కేంద్రంలోని సమర శంఖారావం సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న మండల ప్రధాన కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య,టీడీపీ నాయకులు తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని ప్రతి పల్లెల్లో తెలుగుదేశం జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు.అలానే తెలుగుదేశం జనసేన పార్టీల కలయిక వైసీపీ పార్టీకి వణుకు పుట్టిస్తున్నాయని ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేసి మన ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా రాష్ట్రంలో జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అత్యధిక మెజార్టీతో గెలిపించి మన అమరావతి మన రాజధానిని కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గంటా హరినాద్ రెడ్డి,కొప్పుల బాల వెంకటేశ్వర్లు, గంటా మహి,తాతిరెడ్డి పిచ్చిరెడ్డి, గంటా పెద్దిరెడ్డి, ఆర్నూరి చెన్నయ్య, యక్కంటి వెంకటనారాయణరెడ్డి, మొండెద్దు చిన్నపురెడ్డి,గంటా ఆదినారాయణరెడ్డి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నారా లోకేష్ పర్యటన వాయిదా..?

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జిల్లా పర్యటన వాయిదా పడింది. ఈ నెల 3,4,5వ తేదీల్లో ఒంగోలు పార్లమెంట్ పరిధిలోనిఅన్ని నియోజకవర్గాల్లో పర్యటన ఖరారు అయ్యింది. షెడ్యూల్ కూడా విడుదల చేశారు. అయితే కొన్ని అనివార్య కారణాల వలన నారా లోకేష్ పర్యటన వాయిదా పడినట్లు తెలుస్తుంది. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి 2 లేదా 3వ తేదీన మాగుంట టీడీపీలో చేరనున్నట్లు ప్రచారం జరిగింది. మాగుంట చేరిక కూడా మరో రెండు రోజులు వాయిదా పడే అవకాశం ఉన్న నేపథ్యంలో లోకేష్ పర్యటన కూడా రెండు రోజులు వాయిదా వేసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మాగుంట శ్రీనివాసరెడ్డి టీడీపీలో చేరిన తరువాతే జిల్లాలో లోకేష్ పర్యటన ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

శంఖారావం సభకు స్థల పరిశీలన

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు శంఖారావం రా కదిలిరా సభ ఈ నెల 5వ తేదీన పామూరు పట్టణంలో జరుగనున్నది. పట్టణంలోని జాతీయ రహదారి 565 పక్కన సభ ఏర్పాట్లకు స్థల పరిశీలనను కనిగిరి మాజీ ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరథ రామయ్య,తెలుగు యువత నాయకులు ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, మాజీ సర్పంచ్ డివి మనోహర్, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, పందిటి హరీష్, షేక్ గౌస్ బాషా, పొక నాయుడు, షేక్ ఖాజా రహమతుల్లా దేవరపు మాల్యాద్రి, గుంటుపల్లి శ్రీను పాల్గొన్నారు.

'నాడు-నేడు' పనులు పరిశీలించిన పార్థసారథి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు పథకం కింద చేపడుతున్న పనులను శుక్రవారం కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరిపార్థసారథి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణం పూర్తిచేసిన మరుగుదొడ్లకు సంభందించి మిగతా పనులను పూర్తిచేసి ఉపయోగంలో తీసుకురావాలని సూచించి పాఠశాల స్టేజి ఆధునీకరణ పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలకు నాడు నేడు పథకం కింద మంజూరైన నిధులను విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా త్వరితగతిన నాణ్యతాయుతంగా పూర్తిచేయాలని తెలిపి చేపడుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కదిరిపార్థసారథి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరపతయ్య, జెఇ ప్రకాష్ పాల్గొన్నారు.

జగనన్న ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం అర్హులైన లబ్ధిదారులకు జగనన్న ఇంటి స్థల రిజిస్ట్రేషన్ పట్టాలను ఆర్డిఓ పాలపర్తి జాన్ ఇర్విన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు పైసా ఖర్చు లేకుండా ఇంటి స్థలం ఇచ్చి లబ్ధిదారులకు ఇంటిపై సర్వహక్కులు కల్పించేలా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వటం హర్షించే విషయం అన్నారు. కనిగిరి నియోజక వర్గంలోని ఆరు మండలాల తహసీల్దార్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొని లబ్ధిదారులకు పట్టాలు అందించారు.

ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పండి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అరాచక పాలనకు ఓటుతో చరమ గీతం పడాలని ఓటర్లకు కాంగ్రెస్ నేత గంటా అంజిబాబు కోరారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొనేపూడి దేవరాజ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గంటా అంజిబాబు మాట్లాడుతూ కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి మత పరమైన అంశాలుపై ఉన్న ధ్యాస నిరుపేదలపై లేదన్నారు.

లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలి

- టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని నంద్యాల రోడ్డులోని శ్రీ చీతిరాల కళ్యాణ మండపంలో గిద్దలూరు నియోజకవర్గంలోని టీడీపీ నాయకులతో టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 3వ తేదీన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గిద్దలూరులోని తెలుగుదేశం క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారధులు, ముఖ్య నాయకులతో సమావేశం కానున్నారన్నారు. ఈ సభకు గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం నుండి భారీ సంఖ్యలో తెలుగుదేశం శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. శంఖారావం కార్యక్రమం గిద్దలూరు పట్టణంలోని ఒంగోలు రోడ్డులోని పెట్రోల్ పక్కన సభా ప్రాంగణం ఏర్పాటు చేస్తున్నట్లు, 3వ తేదీ ఉదయం 10లకు రోడ్డు మార్గం ద్వారా లోకేష్ గిద్దలూరు చేరుకుంటారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జడ్పీటీసీ, సర్పంచులు, మాజీ సర్పంచులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు , ముఖ్య నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాలలోని శివ మణికంఠ భారత్ గ్యాస్ ఏజెన్సీ నందు ప్రొప్రైటర్ లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ స్టవ్‌లు, సిలిండర్లను, శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని 26 మంది లబ్ధిదారులకు దోర్నాల మండల భారతీయ జనతా పార్టీ కన్వీనర్ సురవరం గడ్డి వీరారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఉజ్వల యోధుల పథకం కింద గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. పేదలకు అండగా ఉంటారని రానున్న రోజుల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి లబ్ధిదారులకు, కేంద్రం సంక్షేమ పథకాలనుఎంతో మేలు చేస్తున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ బి. మల్లారెడ్డి, రావిక్రింది సుబ్బరత్నం పాల్గొన్నారు.

378 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని చింతగుంపల్లిలో శుక్రవారం నిర్వహించిన రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 378 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని డాక్టర్ ఉండేలా మంజుల ప్రద్యుమ్న్ కిరణ్ రేణుకాదేవిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల వద్దకే ఆరోగ్య సేవలు వెళ్లాలని పేదలకు వైద్యం అందుబాటులోకి రావాలని ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలియజేశారు. 378 మంది రోగులను పరీక్షించగా 17 మందికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.

పీసీపల్లి ఎంపీడీవో సుబ్బారావు

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి నూతన ఎంపీడీవోగా ఏవి సుబ్బారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా గుడ్లూరు ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తూ ఆయన బదిలీపై పీసీపల్లికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన కే శ్రీనివాసులురెడ్డి పల్నాడు జిల్లా రేపల్లెకు బదిలీఅయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో డివి రమణారెడ్డి నుంచి నూతన ఎంపీడీవో ఏవి సుబ్బారావు బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం నూతన ఎంపీడీవోను మండల పరిషత్ అధికారులు, సిబ్బంది సన్మానించారు.

విద్యార్థులకు వరం 'జగనన్న దీవెన'

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-మార్కాపురం : విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న విద్యా దీవెన , అమ్మఒడి, నాడు- నేడు తదితర పథకాలు విద్యార్థి లోకానికి ఒక వరప్రసాదమని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు అన్నారు. శుక్రవారం స్థానిక ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యాదీవెన కార్యక్రమానికి సంబంధించి జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి కళాశాల చైర్మన్, ఏఎంసి చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నారని అన్నారు. నాడు - నేడు, విద్యా దీవెన, అమ్మఒడి తదితర పథకాల అమలు ద్వారా విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఆర్థిక లేమితో ఏ ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచించాలని, అందులో భాగంగానే విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా నిధులు కేటాయిస్తూ ముందుకు వెళుతుందని అన్నారు. పార్టీలకు వర్గాలకు రైతంగా రహితంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సంపూర్ణ మద్దతును అందజేయాలని ఎమ్మెల్యే విద్యార్థులకు పిలుపునిచ్చారు. వైసీపీ రాష్ట్ర సెక్రెటరీ ఎఎంసి చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన జగనన్న దీవెన పథకం ద్వారా రాష్ట్రంలో లక్షలాదిమంది మైనారిటీ విద్యార్థులకు ఎంతో ఉపయోగ జరిగిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వం మైనారిటీలకు పెద్దపీట వేసిందని అన్నారు. ఈ సమావేశంలో బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్, తర్లుపాడు మండల ఎంపిపి ఎస్.భూలక్ష్మి, మాజీ జడ్పీటిసి జవ్వాజి రంగారెడ్డి, వైసిపి నాయకులు బట్టగిరి తిరుపతి రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పఠాన్ అమీరుల్లా ఖాన్ ,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె. మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఉచిత పంటల బీమా జాబితాల ప్రదర్శన

విశాలాంధ్ర-పీసీపల్లి : ఖరీఫ్ సీజన్ 2023 సంవత్సరానికి సంబంధించి వైయస్సార్ ఉచిత పంటల బీమా జాబితాల ప్రదర్శనను ఈ నెల 1నుండి 3వ తేదీ వరకు మండలంలోని రైతు భరోసా కేంద్రాల వద్ద సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శించబడుతుందని మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి తెలియజేశారు. మండల రైతులందరూ రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రదర్శించిన జాబితాలలో మీ పేర్లను తనిఖీ చేసుకొని ఏవైనా తప్పులు ఉంటే దరఖాస్తు ఫారాన్ని పూర్తిచేసి ఇవ్వాలని ఈ అవకాశాన్ని మండలంలోని జాబితాలో ప్రదర్శించిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. సామాజిక తనిఖీ కోసం ఈ-క్రాప్ జాబితాలను అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించనున్నారు. రైతుల పేర్లు, సర్వే నంబర్లు, విస్తీర్ణం, పంట సాగు తదితర వివరాల నమోదు లో ఎక్కడైనా పొరపాట్లు చోటు చేసుకున్నట్టు గుర్తిస్తే వాటిని సంబంధిత అధికారులతో సరి చేయించుకోవాలని తెలిపారు. ఖరీఫ్ 2023బి 24 సంవత్సరానికి సంబంధించి పౌరసరఫరాల శాఖ ద్వారా రైతు భరోసా కేంద్రాల వద్ద మార్కెట్ ధర ప్రకారం కందులను కొనుగోలు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కొండపి నియోజకవం సీఐటీయూ నాయకుల సమావేశం

విశాలాంధ్ర- టంగుటూరు: కొండపి నియోజకవర్గ సీఐటీయూ ముఖ్యనాయకుల సమావేశం టంగుటూరులోని యూటీఎఫ్ కార్యాలయంలో కేవీపీఎస్ నాయకులు వి.మోజెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీపీఎం మాజీ జిల్లాకార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే తవనం చెంచయ్య, సీపీఎం జిల్లా ప్రధమ కార్యదర్శి పమిడి కోటయ్యలకు నివాళులర్పించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జీవీ కొండారెడ్డి కేంద్రరాష్ట్ర బడ్జెట్‌లు ప్రజలపై పడుతున్న భారాలు అనే అంశం గురించి మాట్లాడారు.ఓట్ ఆన్ బడ్జెట్‌లో ఉద్యోగులకు, కార్మికులు, పేదలకు ఒనకూడేది ఏమి లేదని అన్నారు. సీఐటీయూ జిల్లాకార్యదర్శి జి శ్రీనివాసులు మాట్లాడుతూ లెనిన్ తన జీవితాన్ని రష్యాలో సోషలిజం కొరకు అర్పించ రని పేర్కొన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరి రాము, జి.వందనం, జి. అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం సభను చూసి దద్దరిల్లిన తాడేపల్లి ప్యాలెస్

- ముత్తుముల అశోక్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తాడేపల్లిగూడెంలో నిర్వహించిన సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ వైఎస్సార్సీపీ దొంగలకు వ్యతిరేకంగా తేదేపా-జనసేన పార్టీ పోరాడుతున్నాయని, నిన్న జరిగిన టీడీపీ జనసేన తాడేపల్లిగూడెం సభను చూసి వైసీపీ నాయకులకు భయం మొదలైందని, రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకంగా మారనున్నాయన్నారు. జనసేన చేతులు కలిపింది మా వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధికారం కోసం కాదు ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపడం జరిగిందన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి అని,రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలని, జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారని ఆయన దుయ్యబట్టారు. తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైకాపా ఎమ్మెల్సీ అనంత్ బాబు హత్య చేసి ఆ, మృతదేహాన్ని వారి ఇంటికి డోర్ డెలివరీ చేశారు. టీడీపీ అన్న క్యాంటీన్లు తెరిచి పేదలకు రూ.5తో భోజనం పెడితే జగన్ రెడ్డి వాటిని మూయించారు. కరోనా సమయంలో ఫేస్ మాస్క్ అడిగినందుకు దళిత వైద్యుడు సుధాకర్ను మానసిక వికలాంగుడిగా ముద్రవేసి చంపారు. వైఎస్సార్సీపీ వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడని,వై నాట్ 175 అంటున్నాడు జగన్ రెడ్డి ఆయనకు మనం ఎందుకు ఓటు వేయాలో అడుగుతున్నాం,ఆయన ఏం సాధించారు. ప్రజల ప్రయోజనాల కోసం సూపర్ 6ని ప్రవేశపెట్టాం, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్ టీడీపీ దగ్గర ఉంది,ప్రజల సొమ్ము దోచుకోకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తాం.సాగునీరు అందించి రైతులను ఆదుకుంటాం, యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం.పాలన ద్వారా సంపాదించిన సొమ్మును పేదలకు అందజేస్తాం అని టీడీపీ జనసేన పొత్తు సూపర్ హిట్.టీడీపీ విన్నింగ్ వైకాపా లూసింగ్ అని ఆయన అన్నారు.

IN THE COURT OF THE VII TH ADDITIONAL DISTRICT JUDGE COURT : : ONGOLE

EP No. 417 / 2022
IN
ARBITRATION CASE NO : 137 / 2021

Between:-
M/s. Shriram City Union Finance Ltd., Ongole
Rep.by its G.P.A. Holder **P. Sreenu Basha,**
S/o. Khasim Khan, aged about 47 years,
R/o.Ongole. D.Hr./Claimant

Vs

Dwarshala Ramana Reddy & 2 Others ....J.Drs./Respondents

వేలం ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు నందు **తేది. 12-03-2024** న ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు నందు వేలం వేయబడును. కావున స్థిరాస్థిని వేలంలో పాల్గొని పాడదలచినవారు పై కోర్టు నందు ది. **12-03-2024** న హాజరై వేలం పాడుకొనవచ్చును.

స్థిరాస్థి షెడ్యూలు : Item No.1 : Prakasam District- Ongole Registration District - Santhanuthalapadu sub District Ongole Corporation Area Pernamitta Grama Panchayathi and Village Accounts Sy.No.112 out of an extent of Ac 26.43 cents site measuring East to West 31 ft, North to South 72 ft total extent of 2232 sq.ft or 248 sq yards or 207 sq mts **bounded by : East :** Site sold to others by kasu vara prasad rao, **West :** Site of D. Sai Krishna, **North :** 20ft wide Road, **South :** Site Sold to Others by kasu Vara Prasad Rao.

DHR VALUE : 15,00,000/-
AMINA VALUE : 9,00,000/-
HEARING DATE : 12-03-2024

పసుమర్తి శ్రీధర్, అడ్వకేట్, ఒంగోలు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అల్లినగరం గ్రామంలోని బీసీ హాస్టల్ సమీపంలో మెయిన్ రోడ్‌లో కీ.శే షేక్ అబ్దుల్ రహమాన్ జ్ఞాపకార్థం ఆధ్వర్యంలో చలివేంద్ర ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రను అల్లినగరం పంచాయతీ వైసిపి నాయకులు బంగారు విశ్వరూపం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ అబ్దుల్ సుభాన్, గోల్కొండ చాంద్ భాష, కాకర్ల నాగూర్ వలి, గోల్కొండ గఫర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు భరోసా

విశాలాంధ్ర-పామూరు : మహిళలకు ఆర్థిక అభివృద్ధి చేకూర్చడం కోసం మహిళా శక్తి సూపర్ సిక్స్ పథకాలను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ప్రకటించాడని తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, మాజీ సర్పంచ్, పట్టణ టిడిపి ఎలక్షన్ కమిటీ చైర్మన్ దర్శి వెంకట మనోహర్ ప్రసాద్‌లు అన్నారు. శుక్రవారం పంచాయతీ పరిధిలోని గోపాలపురంలో బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటా సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సయ్యద్ ఆమీర్ బాబు, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దోలా శేషాద్రి, టిడిపి సీనియర్ నాయకులు నరసింగ్ సాంబయ్య, పాలపర్తి రమణయ్య పాల్గొన్నారు.

బాలినేనిని కలిసిన చాంద్ భాషా

విశాలాంధ్ర-పామూరు : మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి కనిగిరిలో ఒక అధికారి గృహప్రవేశానికి శుక్రవారం ఉదయం హాజరయ్యారు. కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ భాష బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి సహ కరించాలని కోరారు.

ఉపాధ్యాయుడు సుబ్బరామిరెడ్డి మృతి

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని శివరామ పురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక జనరల్ పాఠశాల నందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఎన్.సుబ్బరామిరెడ్డి శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. మద్దిపాడు మండలం గుర్వారెడ్డి పాలెం గ్రామానికి చెందిన సుబ్బరామిరెడ్డి శివరాంపురం పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యా యునిగా విధులు నిర్వహిస్తున్నారు. అనారోగ్య కారణంగా ఆయన మృతి చెందడంతో తాళ్లూరు మండల విద్యాశాఖ అధికారి జి.సుబ్బయ్య, సుబ్బరామిరెడ్డి భౌతికకాయన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

175 సీట్లలో వైసీపీ గెలుపు తథ్యం

బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-కురిచేడు : రాష్ట్రంలో ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టే ఆలోచనతో ఆంక్షలు లేని ఆరోగ్యశ్రీతో విద్యాదాన మహా దానము అన్నట్లుగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో 175 సీట్లకి 175 గెలుపొంది రెండోసారి ముఖ్యమంత్రిగా అవుతారని దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత వైయస్సార్ పార్టీ ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొట్లపాడు గ్రామపంచాయతీలో పొట్లపాడు ముండదుపాలెం గ్రామాలలో మన ఊరికి మన శివన్న ఎలక్షన్ ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి పొట్లపాడు గ్రామంలో జరిగిన సభలో పై విధంగా అన్నారు. అమ్మ ఒడి జగనన్న విద్యా దీవెన జగనన్న వసతి దీవెన ద్వారా ప్రతి పేద కుటుంబంలో ఉన్న విద్యార్థి పై చదువులు చదువుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా అన్నారు. గత ఎన్నికలలో చెప్పిన మేనిఫెస్టో ప్రకారము చెప్పినట్లు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి దేనాన్ని అన్నారు చరిత్రలో కొందరు నాయకులు మాత్రమే గుర్తు పెట్టుకుంటుందని చరిత్రలో జగన్ పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని అన్నారు. దర్శి నియోజకవర్గంలో కుల మత తారతమ్య బేధము లేకుండా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి వారి అవసరాలు తీరుస్తున్నానని మీరందరూ నన్ను దీవించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అలాగే జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలుగన్న స్వరాజ్యం రావాలంటే జగనన్న స్థాపించిన గ్రామ సచివయాలు వ్యవస్థతోనే సాధ్యమవుతుందని అన్నారు. వాలంటరీ వ్యవస్థను నూతనంగా ప్రవేశపెట్టి ప్రతి రాష్ట్రానికి మన రాష్ట్రము ఆదర్శంగా నిలిచిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బూచేపల్లి అభిమానులు అలగే జడ్పిటిసి ఎంపీటీసీలు వాలంట రీలు గ్రామ సర్పంచులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

నూతన క్రిమినల్ చట్టాలపై సెంట్రల్ డిటెక్టివ్ సంస్థ అవగాహన

విశాలాంధ్ర-మార్కాపురం : సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఫిబ్రవరి 26 నుండి మార్చి 1 వ తేది వరకు సేన్సిటైజేషన్ ఆఫ్ న్యూ క్రిమినల్ చట్టాలపై 2023 అవగాహన సదస్సు (శిక్షణ) కార్యక్రమం జరిగింది. ఈ సదస్సుకు ఏపీ, తెలంగాణ, ఒరిస్సా, పాండిచ్చేరి,కేరళ తదితర రాష్ట్రాల నుండి ఐపీఎస్ అధికారులు, డీఎస్పీలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ తో కలిపి మొత్తం 50 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయ న్యాయ సమ్మిహిత, భారతీయ సాక్ష్య అధినయం, భారతీయ నాగరికత సురక్ష సమ్మిహిత తదితర నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన (శిక్షణ) ఇవ్వడం జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న మార్కాపురంకు చెందిన ఆరవ అదనపు జిల్లా న్యాయస్థానం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపిపి)ఆర్ బాలు నాయక్‌కు ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కో ఆర్డినేటర్ రాజ్ కుమార్ ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. బాలు నాయక్ మాట్లాడుతూ నూతన క్రిమినల్ చట్టాలపై జరిగిన అవగాహన సదస్సు ద్వారా నేర్చుకున్న పాఠాలు భవిష్యత్తులో తనకు ఎంతో ఉపయోగ పడుతాయని ఆశిస్తున్నానని అన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో బాలినేని, దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి పట్టణంలోని బిజ్జం శ్రీనివాసులురెడ్డి వారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డి మరియు వారి సతీమణి శశిదేవి, మరియు కనిగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇన్చార్జి, హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వై.ఎం.ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి,గోవర్ధన్ రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వెలిగండ్ల మండల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మండల జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మొక్కుబడిగా పౌరహక్కుల దినోత్సవ సభలు

దళితనేత ప్రేమ్‌కుమార్ ఆగ్రహం

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం అబ్బాయి పాలెం గ్రామం ఎస్సీ కాలనీలో ప్రతి నెల ప్రభుత్వం నిర్వహిస్తున్న పౌర హక్కుల దినోత్సవం సభలు ప్రతి నెల చివర రోజున మండల ముఖ్య అధికారులందరు హాజరు కావాలని జీవో ఎమ్మెస్ నెంబర్ 105,106 ఉన్న జిల్లా కలెక్టర్ జి.ఓ అమలు చేస్తున్నప్పటికీ పౌర హక్కుల దినోత్సవ సభకు ముఖ్యమైన మండల అధికారులు ఎవరూ హాజరు కావడం లేదని, వారి కిందిస్థాయి అధికారులు పంపిస్తే గ్రామంలో దళితవాడలో ఉన్న దళితుల సమస్యలను పరిష్కరించక పోగా మండల అధికారితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తప్పుకుంటున్నారని దళితనేత గర్నెపూడి ప్రేమ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పౌరహక్కుల దినోత్సవం సభలు అంటే తెలియని అధికారులు పంపించి దర్శి మండలంలో వివిధ గ్రామాల్లో దళితవాడలలో మంచినీటి సమస్య దళితులు చనిపోతే స్మశాన సమస్య, మౌలికవసతులు గ్రామాలలో దళితులు ఎదుర్కొనే చిన్న సమస్యలను కూడా పరిష్కారం చూపటం లేదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రదళిత సేన దర్శినియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రెటరీ పవన్, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు కరెంట్ లైన్మెన్ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ కొత్తపల్లి పుల్లయ్య అధిక సంఖ్యలో దళితులు పాల్గొన్నారు.

ఎరిక్షన్ బాబును గెలిపించండి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : నియోజకవర్గంలో టిడిపి -జనసేన కలయికలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబును అధిక మెజారిటీతో గెలిపిస్తామని జనసేన పార్టీ పుల్లలచెరువు మండల కన్వీనర్ కొరారి అచ్చయ్య స్పష్టం చేశారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయనను పుల్లలచెరువు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 3న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎర్రగొండపాలెం వస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని సమన్వయంతో జయప్రదం చేయాలని ఎరిక్షన్ బాబు వారిని కోరారు. జనసేన నాయకులు స్పందిస్తూ ఎర్రగొండపాలెం నుంచి ఎరిక్షన్ బాబును గెలిపిస్తామని అన్నారు. నారా లోకేష్ బహిరంగ సభను జయప్రదం చేస్తామన్నారు. జనసేన పార్టీ నాయకులు ఆర్మీ బుజ్జి, పసుపులేటి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఎంపీడీవో బి శంకరరావు అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పూరిమెట్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యాధికారులు బి మధు శంకర్, సిహెచ్ ప్రవీణ్ కుమార్ లు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో 420 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, సూపర్వైజర్ నాగేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ ఎస్ కే యం యంసుభాని, ఎల్ టి సి ఆనంద్, ఎమ్మెల్ హెచ్ పి లక్ష్మి, రత్నకుమారి, ఏఎన్ఎం ఎస్ డి మీరాభి, ప్రవీణ్ కుమార్, పి హరినాథ్, ఐ నిర్మలాదేవి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రికి దుప్పట్లు, వీల్‌చైర్ అందచేత

విశాలాంధ్ర-పర్చూరు: రోటరీ ఆధ్వర్యంలో పర్చూరు ప్రభుత్వ ఆస్పత్రికి దుప్పట్లు, వీల్‌చైర్ రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు శుక్రవారం అందించారు. ఆయన మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అవసమైన డయాలసిస్ యూనిట్‌ను వైద్యుల సూచన మేరకు రోటరీ జిల్లా నుండి సమకూర్చగలమని తెలిపారు. ఆస్పత్రిలో దిండ్లు, కవర్లు అవసరమని వైద్యులు తెలిపారు. రోటరీ ద్వారా చేయూత అందిస్తామని శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, ప్రతినిధులు కేఎస్‌ఆర్‌కే ప్రసాద్, కోట శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, ఆంజనేయులు, పోలిశెట్టి చంద్రం, డాక్టర్ అరుణకుమార్, డాక్టర్ సౌమ్య, హెడ్‌నర్సు రత్నకుమారి, సిబ్బంది ఉన్నారు.

గిరిజన ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈనెల 7న నిర్వహించే గిరిజన ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని టీడీపీ బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమ్మేళన గోడపత్రి కను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, ఏవీ కృష్ణ, నల్లబోతుల శ్రీనివాసరావు, మల్లా శ్రీను, ఆంజనేయులు, శోభన్‌బాబు, జీవన్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, మల్లిఖార్జునావు ఉన్నారు.

విఠలాపురంలో 'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని విఠలాపురం గ్రామంలో గల సచివాలయం వద్ద శుక్రవారం తాళ్లూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష 2వ విడత కార్యక్రమం నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల సర్పంచ్ ల సంఘ అధ్యక్షులు గ్రామ సర్పంచ్ మారం ఇంద్రసేనారెడ్డి ప్రారంభించారు. అనంతరం తాళ్లూరు మండల ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ కే ఖాదర్ మస్తాన్ బి, ఇతర ప్రత్యేక వైద్యాధికారుల సమక్షంలో గ్రామంలోని వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించడమే కాక, రక్త పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇదే కాకుండా కంటి పరీక్షలు ఇతర రకాల పరీక్షలను కూడా నిర్వహించారు. అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పవన్ కుమార్, ఫార్మసిస్ట్ రమేష్, వైద్య సిబ్బంది, వైద్య సహాయ సిబ్బంది, గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రాక్షస పాలన అంతమే కూటమి లక్ష్యం

ఎమ్మెల్యే అనగాని

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్రంలో ఉన్న అరాచక పాలనను తుదముట్టిం చేందుకు టిడిపి జనసేన కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎంసీ హాల్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొన సాగుతుందని రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పి చరమగీతం పాడాలన్నారు. సైకో పాలల్లో రాష్ట్రం 30 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కి వెళ్ళిందన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం రానున్న 40 రోజులు పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్వప్రయోజనాల కోసం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమిగా ఏర్పడి సైకో పాలనపై యుద్ధం చేస్తున్నారని చెప్పారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలకు ప్రజలు నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. నియోజకవర్గ డెల్టా టైగర్ అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. టిడిపి, జనసైనికులు రాష్ట్రంలో కొనసాగుతున్న దుర్మార్గపు పాలనను అంతమొందించేందుకు సైనికులు వలె పనిచేసి రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య పార్టీ పరిశీలకులు రామస్వామి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మురళీధర్ రావు జి వి నాగేశ్వర రావు, మేక శివరామకృష్ణ, విచారపు వీరయ్య, సుబ్రమణ్యం పట్టాభి రామారావు, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, నియోజకవర్గ కన్వీనర్ మత్తి భాస్కరరావు, మహిళ రాష్ట్ర జిల్లా ప్రతినిధులు దున్న జయప్రద పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్' క్యాంపెయిన్‌లో టీడీపీ మహిళా సైన్యం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ క్యాంపెయిన్ కార్యక్రమంలో టీడీపీ మహిళా సైన్యం ఉత్సాహంగా చేపడుతున్నారు. పట్టణంలోని 11వ వార్డు 96వ బూత్‌లో తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు కొత్త ఓటు నమోదు కార్యక్రమం చేపట్టారు. టీడీపీ మహిళా సైన్యం పల్లం సరోజిని, కూచిపూడి ఝాన్సీరాణి, దగ్గుమల్లి రాణి, షేక్ నజ్మా ఓటర్లను చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి బూత్ ఇంచార్జ్ ఉప్పాల శ్రీను, పట్టణ బీసీ సెల్ నాయకులు శేఖర్ తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు మహిళా కమిటీ సభ్యులు ఉన్నారు. తల్లికి వందనం ఆడబిడ్డ నిధి, సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు ఉచితం, యువతకు 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భృతి రూ.3 వేలు వృద్ధులకు పెన్షన్ పెంపు మేని ఫెస్టోలోని విషయాలను వివరించారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.

కొనకనమిట్ల ఎంపీడీవోగా సుగుణమ్మ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలం నూతన ఎంపీడీవోగా కే సుగుణమ్మ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. బాపట్ల జిల్లామద్దిపాడు మండల ఎంపీడీవోగా పనిచేస్తున్న ఈమె ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన అద్దంకి శ్రీనివాస్ మూర్తి బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండల ఎంపీడీవోగా బదిలీ అయ్యారు.

పల్స్ పోలియో విజయవంతం చేయాలి

వైద్యాధికారులు బాలయ్య, పృథ్వీరాజ్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : దేశవ్యాప్తంగా ఈ నెల 3 తేదీ ఆదివారం నుంచి 5 తేదీ వరకు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొనకనమిట్ల గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాలలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారులు ఎస్సీ బాలయ్య బి పృథ్వీ రాజులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు సంవత్సరాల నిండిన వారందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఆదివారం కేంద్రాలలో ఉండి కార్యకర్తలు చుక్కలు వేస్తారని సోమ మంగళవారాలలో ఇంటింటా తిరిగి చుక్కలు వేయడం జరుగుతుందన్నారు తమ పిల్లలందరికీ విధిగా చుక్కలు వేయించుకోవాలని కోరారు. గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పల్స్ పోలియోపై అవగాహన కల్పించాలని వారు కోరారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని కొత్తూరు గ్రామం వద్దగల పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రానున్న నేపథ్యంలో వెలిగొండ ప్రాజెక్టు సొరంగ మార్గం వద్ద, శిలాఫలకం పైలాన్ వద్ద, హెలిప్యాడ్ వద్ద, మరియు పరిసర పరిసర ప్రాంతాలను శు క్రవారం, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా మెగా ప్రాజెక్టు మేనేజర్ రాంబాబును కలిసి ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రాజెక్టు వివరాలు సేకరించిన అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు టన్నెల్ సొరంగాలతో పాటు హెలిప్యాడ్, పైలాన్‌లను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు. వెలుగొండ ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, మార్కాపురం డీఎస్పి బాల సుందర్రావు, ఎర్రగొండపాలెం సిఐ రాములు కంభం సిఐ రామకోటయ్య, నాయక్, పెద్ద దోర్నాల ఎస్ఐ అంకమ్మరావు సిబ్బంది పాల్గొన్నారు.

పలు కటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి : కొరిశపాడు మండలంలో శుక్రవారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పలు కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని పి.గుడిపాడు గ్రామానికి చెందిన బొమ్మనబోయిన వెంకటసుబ్బారావు కిడ్నీ వ్యాధి బారినపడటంతో వారి నివాసానికి వెళ్ళి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. అదే గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదాలలో గాయాల పాలైన గాలి సురేష్‌పాలిపోగు కోటయ్య, కందుకూరి బాబులను పరామర్శించారు. తమ్మవరం గ్రామానికి చెందిన దుగ్గినేని నాగేశ్వరరావు ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకోగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అనమనమూరు గ్రామ మాజీ సర్పంచ్ సోదరుడు కవల అంజయ్య ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి అంజయ్య మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు.

గ్రేసమ్మకు బూచేపల్లి నివాళి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరు జడ్పిటిసి తాతపూడి మోజెస్ రత్నం రాజు పెద్దమ్మ తాతపూడి గ్రేసమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న దర్శి మాజీ ఎమ్మెల్యే దర్శి వైసీపీ సమన్వయకర్త డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల వెంకటేశ్వర రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయ డైరీ ఎండి ఎనుముల శ్రీనివాసరెడ్డి, పసుపు గళ్ళు ఉప సర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, ఆదర్శ పాఠశాల చైర్మన్ బిజ్జం సుబ్బారెడ్డి, తాతపూడి దేవయ్య, పాలేపోగు డగ్లస్, గానుగపాటి ఎలీషా, పుచ్చ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

యాదవులను విస్మరిస్తున్న టీడీపీ

- యాదవులు జెఏసీ

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు,నెల్లూరు, బాపట్ల పార్లమెంటు పరిధిలో ఒక్క యాదవునికి సీటు కేటాయించ కపోవడం దారుణమని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు జేఏసీ జిల్లా అధ్యక్షులు చిరుమామిళ్ల గోపి కృష్ణ యాదవ్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 15 శాతం గా ఉన్న యాదవులకు జనాభా దామాషా ప్రకారం యాదవులకు సీట్లు కేటాయించ కుండా చంద్రబాబు నాయుడు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని అలాగే జరిగితే రానున్న ఎన్నికల్లో యాదవుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. జనసేన పార్టీని నమ్ముకుని మొదటి నుండి టీడీపీకి వెన్నుదన్నుగా ఉన్న యాదవులను విస్మరించటం ఏమిటని ప్రశ్నించారు,మూడు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఒక్క ఎమ్మెల్యే గాని ఒక ఎంపీ గాని కేటాయించకపోవడంలో చంద్రబాబు నాయుడు ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గతంలో ఎన్టీ రామారావు యాదవులకు అధిక ప్రాధాన్యత ఇస్తే నేటి చంద్రబాబు నాయుడు రాజకీయంగా యాదవులను దెబ్బతీస్తున్నారని తెలిపారు అధికార పార్టీ ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం లోని కనిగిరి నియోజకవర్గాన్ని యాదవుల కేటాయిస్తే అలాగే నెల్లూరు పార్లమెంటు పరిధిలోని కందుకూరు నియోజకవర్గం యాదవులకు కేటాయిస్తే తెలుగుదేశం పార్టీ ఎందుకు యాదవులకు సీట్లు కేటాయించటం లేదని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో యాదవులు ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు ఆలోచించే పరిస్థితులు వస్తున్నాయని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి యాదవ సరియైన గుణపాఠం చెబుతారని శ్రీనివాసులు,గోపి కృష్ణ యాదవ్ హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం ఆద్వర్యంలో మండల స్థాయి మహాసభ

విశాలాంధ్ర- టంగుటూరు: జరుగుమల్లి మండలం వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో 3వతేది ఉదయం పది గంటలకు, కొండూరి రామచంద్రరెడ్డి స్థలంలో జరుగుమల్లి మండల స్థాయి మహాసభ జరుగనున్నదని సీపీఐ జరుగుమల్లి మండల కార్యదర్శి గద్దల బాలకోటయ్య ఒ ప్రకటనలో తెలియజేసారు. భూమి, సామాజికన్యాయం, ఉపాధి సాధన కోసం, భూమిలేని నిరుపేదలకు వ్యవసాయ సాగుభూములు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఈ మహాసభను ఏర్పాటుచేస్తున్నామని అన్నా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రావ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి, ఎఐటీయూసీ కొండపి నియోజకవర్గ కార్యదర్శి టి.ప్రభాకర్, సిపిఐ కొండపి మండల కార్యదర్శి ఆర్.లక్ష్మి, సీపీఐ సింగరాయకొండ మండల కార్యదర్శి బాలాజీరెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు. మండలస్థాయిలో ఉద్యమనిర్మాణ కార్యక్రమములో భాగంగా భవిష్యత్ కార్యాచరణ, నూతన సమితి ఎన్నిక ఉంటుందని, అన్ని గ్రామాల నుండి పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధించాలి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : భవన నిర్మాణ కార్మిక సంఘం మార్బుల్ సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పూల సుబ్బయ్య భవనంలో ఉదయం 11 గంటలకు సమావేశం జరి గింది. ముఖ్య అతిథులుగా అందె నాసరయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి షేక్ ఖాసిం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునర్దించాలని కార్మిక సంక్షేమ పథకాలు అమలుపరచాలని పెండింగ్‌లో క్లెయిమ్స్ 1,32,000 అప్లికేషన్ పునర్ పరిశీంచాలని సంక్షేమ బోర్డు ద్వారా ప్రభుత్వం తీసుకున్న రూ.1200 కోట్లు వెంటనే ఇవ్వాలని కార్మిక చనిపోతే సహజమానానికి ఐదు లక్షల వెంటనే ఇవ్వాలని ప్రమాదానికి 10 లక్షలు ఇవ్వాలని మహిళ కాన్పులకు లక్ష రూపాయలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈఎస్ఐపీఎఫ్ లో కల్పించాల న్నారు. అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా శ్రీరామ్ వెంకటేశ్వర్లు ఎం అనిల్ కుమార్ పీ మహాస్వామి పాల్గొన్నారు.

కనపర్తి కుటుంబాన్ని పరామర్శించిన ఏలూరి

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి తెలుగుదేశం పార్టీ నాయకులు కనపర్తి నాగేశ్వరరావు,తండ్రి కనపర్తి శ్రీరామ్మూర్తి ఇటీవల మృతిచెందగా నాగేశ్వరరావును వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరామర్శించారు. శ్రీరామ్ మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గొట్టిపాటి హనుమంతరావు మాతృమూర్తి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నాయనమ్మ గొట్టిపాటి సుబ్బాయమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుమారుడు రాంబాబు పరామర్శించారు. మండల టిడిపి అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు, సూరిశెట్టి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెదయిర్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని కోదండరామపురం మెట్లవారిపాలెం గ్రామంలో ఉన్న దళితుల భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడాన్ని ఖండిస్తూ అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితులు ధర్నా నిర్వహించారు తహసీల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమిలేని పేదలకు 1994 సంవత్సరంలో 22 మంది మాల మాదిగ కులానికి చెందిన దళితులకు ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి ప్రతి వ్యక్తికి రెండు ఎకరాలు చొప్పున ఉచితంగా పంపిణీ చేసిందన్నారు. పేదలకు వ్యవసాయ భూములు పంచాలని పలు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ భూములు ఉన్నచోట అసైన్మెంట్ భూములు పంపిణీ చేయగా అసైన్మెంట్ భూములులేని గ్రామాలలో ప్రభుత్వం భూములను కొనుగోలు చేసి పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ భూమిని 1994 సంవత్సర కాలంలో రిజిస్టర్ కార్యాలయం నందు తాకట్టుపెట్టుకుని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 8400 చొప్పున ప్రతి ఒక్కరూ లోన్ తీసుకున్నారని ఈ లోను 2023 నేటి ప్రభుత్వం వ్యవసాయ రుణాలు రద్దు చేయడంలో భాగంగా వీరి రుణాలు మాఫీ అయ్యాయని అన్నారు. 2023 సంవత్సరం వరకు ప్రభుత్వం దగ్గర వీరికి సంబంధించినవేనని భూమి హక్కులు ఉండగా 2010 సంవత్సరంలో ఎలా రిజిస్ట్రేషన్ జరిగిందని ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు కనిగిరి సబ్ రిజిస్టర్ అధికారులు కలిసి పేదలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తపరిచారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దళితులకు ఇచ్చినటువంటి పట్టా భూముల్లో అక్రమ దారులు జామాయిల్ వేశారని కౌలు ఇవ్వకుండా ఎవరు వేశారో స్పష్టత లేకుండా గత పది సంవత్సరాల నుండి సాగు జరుగుతుండటంతో తమ భూముల్లో ఉన్నటువంటి జామాయిలను తొలగించడం కోసం వెళ్లిన 22 మంది దళితులపై అక్రమంగా కేసులు పెట్టడం దారుణమన్నారు. దళితులపై పెట్టిన కేసులను వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు అక్రమ దారులతో పోలీసు రెవెన్యూ వ్యవస్థ కుమ్మ క్కయిందని అందుకే దళితులకు అన్యాయం చేస్తు న్నారని అన్నారు అక్రమ రిజిస్ట్రేషన్ సాగు దారు లను రికార్డు నుండి తొలగించి దళితుల భూమిని దళితులకే రిజిస్ట్రేషన్ చేయాలని లేని పక్షంలో ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల పెద్దబాలయ్య ఎర్రగుంట్ల చినబాలయ్య నారాయణ మార్కండేయులు సిఐటియు నాయకులు మహేష్ రాగి మాల్యాద్రి కనపర్తి లక్ష్మమ్మ వలేటి మాలకొండమ్మతో పాటు 22 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో

బడుగు,బలహీన, మైనార్టీ వర్గాలకు రక్షణ కరువు

-యూపీలో సుమేష్ కుటుంబానికి న్యాయం చేయాలి

-కలెక్టర్‌కు అర్జీ ఇచ్చిన కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున

విశాలాంధ్ర-ఒంగోలు: బిజెపి పాలనలో బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు రక్షణ కరువయ్యిందని, యుపిలో చోటు చేసుకున్న సుమేష్ ఉదంతంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉద్దండి మల్లికార్జున డిమాండ్ చేశారు.ఈ మేరకు శు క్రవారం కలెక్టర్‌కు వనతి పత్రం అందజేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేష్ లిలోదియ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గారికి మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఈ మెమోరాండం ఉద్దేశం ఉత్తర ప్రదేశ్ లోని రాంపూర్ జిల్లా సిలైబార గ్రామంలో పార్కు దగ్గర అంబేద్కర్ విగ్రహం పెట్టేదా నిమిత్తం ఘర్షణ చోటు చేసుకున్న నేపథ్యంలో పోలీసులు అదుపు చేయాల్సిన పరిస్థితుల్లో పదో తరగతి పరీక్షలు రాసి ఇంటికి వెళుతున్న సుమేష్ అనే 17 ఏళ్ల విద్యార్థి పోలీస్ కాల్పుల్లో మరణించడం జరిగింది. తదనంతరం పోలీసులు పిల్లవాడి బాడీని పోస్టుమార్టం చేయకుండా ఎలాంటి సాక్షాలు లేకుండా బరియల్ చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సెక్రెటరీ దేవి రెడ్డి ఆదినారాయణ రెడ్డి మీడియా స్పోక్ పర్సన్ మనం ప్రసన్నరాజుచ ఒంగోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెలగలపూడి బుజ్జి కొండేపి నియోజకవర్గ ఎస్సీ నాయకుడు బత్తుల శాంత పాల్ పాల్గొన్నారు.

వివాహ ధ్రువీకరణ పత్రాల రిజిస్టర్ కొట్టివేతలపై ఆగ్రహం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : సిబ్బందితో ఇష్టారీతిన ప్రవర్తిస్తే కుదరదు. ఉద్యోగులు జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహి స్తారు. వారి విధుల్లో జోక్యం చేసుకుంటే తగు చర్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. ఇక్కడి ఫిర్యాదులపై కలెక్టర్‌కు తగు నివేదిక అందజేస్తా' అని ఉప్పుగుండూరు పంచాయతీ కార్యదర్శిపై డీఎల్పీవో ఉషారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. శు క్రవారం ఆమె మండలంలోని ఉప్పుగుండూరు పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఆ పంచాయతీ కార్యదర్శి హరిబాబు తరచూ సిబ్బందితో అనుచితంగా వ్యవహరిస్తుండడంతో వారు ఇటీవల కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విచారణకు ఆదేశించారు. దీంతో డీఎల్పీవో విచారణాధికారిగా హాజర య్యారు. సిబ్బంది తమ సమస్యలను డీఎల్పీవోకు వివరించారు. తమకు కనీస గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు శాలరీలను ఉద్దేశ్య పూర్వకంగా నిలిపివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వివాహానికి సంబంధించి మైనర్‌కు మేజర్ అని ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు సిబ్బంది తెలిపారు. దీనిపై డీఎల్పీవో పంచాయతీ కార్యదర్శిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ స్వలాభం కోసం సిబ్బంది ఉద్యోగాలను ప్రమాదంలోనికి నెడతావా..? అని ప్రశ్నించారు. ఇక వలంటీర్లు వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు. ఇక సిబ్బందిని పంచాయతీ కార్యదర్శి తన చాంబర్లోకి పిలిచి ఇష్టానుసారం మాట్లాడాడని పలువురు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై సమగ్ర నివేదికను కలెక్టర్కు అందజేయనున్నట్లు డీఎల్పీవో తెలిపారు. ఇక ఈయనపై గతంలో వేటపాలెంలోనూ అనేక ఫిర్యాదులున్నాయి. అక్కడ కూడా సిబ్బందితో అనుచితంగా ప్రవర్తించడంతో వారు పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర - చీరాల : చీరాల మండలం ఈపురుపాలెం విధ్యాభారతి స్మార్ట్ స్కూల్ లో ఫేర్ వెల్ డే సంబరాలు అంబరానంటాయి. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థిని విద్యా ర్ధులకు స్కూల్ యాజమాన్యం వీడ్కోలు పలుకుతూ పరీక్షలు బాగా రాసి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని స్కూల్ డైరెక్టర్ విజయ్ కృష్ణ అభిలాషించారు. చీరాల రైట్ హాస్పిటల్ డాక్టర్లు ప్రశాంత్,నాగుర్లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు మనో ధైర్యాన్ని, పరీక్షల సమయంలో ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై తగు సలహాలు సూచనలు చేశారు.

నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని దేవాంగపురి గ్రామం నుండి చీరాల వైపు ద్విచక్ర వాహనం పై వస్తూ మూడు మంచినీటి క్యానుల ద్వారా నాటు సారాను తరలిస్తున్న ఇద్దరు మహిళలను చీరాల ఒకటవ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ శేషగిరిరావు మాట్లాడుతూ క్యానుల్లో నాటు సారాను తరలిస్తుండటాన్ని గుర్తించి అరవై లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న మహిళలపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఈ దాడులలో సీఐతో పాటుగా ఏఎస్ ఐ సుబ్బారావు, సిబ్బంది కృష్ణ, పరమేష్, రఘు పాల్గొన్నారు.

ఎంఎస్ కార్ వాష్ వీల్ అలైన్మెంట్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల : అధునాతనమైన పరికరాలతో కార్ వాష్ చేసే షోరూం లు చీరాలలో ఏర్పడటం ఎంతో ఆనందమని వాహన యజమా నులు ఇటువంటి సేవలు వినియోగించుకో వాల న్నారు.క్రిస్టియన్ మైనారిటి జోనల్ చైర్మన్ పట్టెం డేవిడ్ మనోహర్ చీరాలలోని వేటపాలెం రోడ్డులో ఎంఎస్ కార్ వాష్ షోరూంను శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా, గోదావరి బేసిన్

గ్యాస్ నిక్షేపాల్లో రాష్ట్ర వాటా దక్కించుకోవాలి

-రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు

విశాలాంధ్ర-ఒంగోలు: కృష్ణా, గోదావరి బేసిన్ గ్యాస్ నిక్షేపాలలో రాష్ట్ర వాటా దక్కించుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కృష్ణ గోదావరి బేసిన్ సహజ వనరుల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన్ హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకినాడ కు 30 కిలోమీటర్ల దూరం సముద్ర గర్భం నుండి 2024 జనవరి 7 నుండి చమురు ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. గ్యాస్‌తో పాటు చమురు ఉత్పత్తి విలువ కొన్ని లక్షల కోట్ల రూపాయలు మించి ఉంటుందన్నారు. ఆంధ్ర రాష్ట్ర తీరంలో ఉన్న చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్ని మార్చబోతున్నాయి మన తీర ప్రాంతంలో చమురు ఉత్పత్తి ఆంధ్ర ప్రజల ఆర్థిక అభివృద్ధికి చాలా కీలకమైన విషయమని అన్నారు. సహజ న్యాయానికి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా దేశంలో లభ్యమవుతున్న సహజ వాయువులు మన సరిహద్దులు దాటి 1500 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుజరాత్ మహారాష్ట్రకు తరలిపోతున్నాయి. 45, 50శాతం గ్యాస్ గుజరాత్‌కు 24 శాతం మహారాష్ట్రకు ఆయా రాష్ట్రాల పరిశ్రమలకు ఇచ్చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితంగా రిలయన్స్ లాంటి సంస్థ మన సహజ వనరుల దోపిడీని నిరాకంటగా కొనసాగిస్తున్నాయన్నారు. రాష్ట్రంలోనే ఎన్నికల్లో పాల్గొనే అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చే విధంగా ప్రజా ఉద్యమం కొనసాగాలని మన న్యాయమైన వాటాను సాధించుకోవాలని దానికి అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడైనా ఏ ప్రాంతంలోనైనా సహజ వనరులు ఆ ప్రాంత అవసరాలకు ఉపయోగపడాలనేది అంతర్జాతీయ న్యాయ సూత్రం అన్నారు. 12వ ఆర్థిక సంఘం కూడా సహజ వనరులు ఆయా ప్రాంతాల్లో 50 శాతం కేటాయించాలని చెప్పిందన్నారు దీనికి విరుద్ధంగా మన సహజ వనరుల్ని కొల్లగొట్టబోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు విశాఖ ఉక్కు సాధన కోసం ఏ విధంగా పోరాటం చేశారు. అదే విధంగా మన సహజమైన 50శాతం వాటా కోసం పోరాడాలని అది సాధించుకుంటే 14 కిలోల వంట గ్యాస్ 100 రూపాయలకే ఇవ్వచ్చుని లీటర్ పెట్రోల్ డీజిల్ 10 రూపాయలకే ఇవ్వచ్చుని మన పరిశ్రమలకు కేటాయించడం వలన నిత్యవసర సరుకుల ధరలు తగ్గుతాయని ఆయన అన్నారు దీని కోసం కలిసికట్టుగా ఉద్యమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ పొలిట్ బ్యూరో సభ్యులు మనవ హరిప్రసాద్, సుపరిపాలన వేదిక నాయకులు తాటిపర్తి గోపాల్ రెడ్డి, సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు అయ్యప్ప రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వి రాజగోపాల్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె వీరారెడ్డి, ఐ ఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, సిపిఐ నాయకులు సర్దార్, పివిఆర్ చౌదరి రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కొంగర నరసింహం, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కే పేరయ్య ప్రజాస్వామిక వాదులు ఆవుల సుబ్రహ్మణ్యం ,జద్చర్ల జగన్, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకులు పివి రమణారెడ్డి పౌర సమాజం నాయకులు గుమ్మల నరసింహారావు ఏపీసీఎల్సి జిల్లా నాయకులు నల్లూరి క్రాంతి ఓపిడిఆర్ జిల్లా అధ్యక్షులు గాలి సంగీతరావు ఓపిడిఆర్ కార్యదర్శి ఏఎల్ ప్రసాద్ కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు అంకయ్య సుబ్బారావు, ఏ పి టి ఎఫ్ మాది రాష్ట్ర సహాయ కార్యదర్శి పివి సుబ్బారావు రచయిత పిన్నికి శ్రీనివాసరావు పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వి రామ్మోహన్‌రెడ్డి న్యాయవాది పిచ్చయ్య కార్మిక నాయకులు పి నరేంద్ర సిపిఎంఎల్ నాయకులు టి వెంకటస్వామి సిపిఐ నాయ కులు ప్రభాకర్ ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షులు ఏ సలార్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు గొట్టిపాటి పరామర్శ

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని పలు కుటుంబాలను అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పరామర్శించారు. రామాంజనేయపురం గ్రామానికి చెందిన దాసరి ప్రసాదు,దాసరి కిషోర్ అన్నదమ్ములు ఇరువురు కాకినాడ జిల్లా పత్తిపాడు సమీపంలోని పాదాలమ్మ గుడి వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన కుంచాల గోపి ఇటీవల మృతిచెందగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం సూరేపల్లి గ్రామంలో గుర్రాల వీరరాఘవమ్మ ఇటీవల మృతి చెందగా వీరరాఘవమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈయన వెంట ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

వార్డుల్లో 'ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ'

విశాలాంధ్ర - చీరాల రూరల్ : విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎం ఎం కొండయ్య అన్నారు. స్థానిక నాయకులతో కలిసి 14,15,19 వార్డులలో, చీరాలలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి వై .రామకృష్ణ చీరాల మండలంలో పనిచేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా 2023-24 సంవత్సరం రబీ సీజన్లో అమలవుతున్న పథకాలను రైతులకు వివరించాలన్నారు. గవినివారి పాలెంలో రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిమ్, మండల వ్యవసాయ అధికారి ఐ సుమతి, చీరాల మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

కనిగిరిలో 'బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీ'

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు ఏడవ వార్డులో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకం కింద సూపర్ సిక్స్ పథకాల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని సురేందర్ రెడ్డి, ఆచాల రవి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే రాష్ట్ర అభివృద్ధితో పాటు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉండేలా శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, అచల రమేష్ ,బాలాజీ, రవి, భూమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లు పాడులో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి భాస్కరరావు, ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డిల పర్యవేక్షణలో ఉభయ దాతల సహాయ సహకారాలతో అన్ని రకాల కార్యక్రమాలు శాస్త్రోక్తంగా వేద పండితులతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఎంపీపీ సూ రెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలు, మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, తర్లు పాడు మండల ఎస్సై వేముల సుధాకర్ ముండ్లమూరుఎస్సై వై నాగరాజు, కురిచేడు ఎస్సై ఆర్ సుమన్, కేకే మిట్ల ఎస్సై కె మాధవరావు, పొదిలి ఎస్ఐజికోటయ్య,ఆలయఉభ య దాతలు, భక్తుల పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర - వేమూరు : వేమూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గురువారం రాత్రి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు సమక్షంలో శుక్రవారం టిడిపిలో చేరారు. అన్నే వేణు , పసి ,తురుమెళ్ళ ప్రవీణ్ ,జల్లి సుదర్శన్, జల్లి ఆనంద్ వారితోపాటు మరొక పది కుటుంబాల వారు పార్టీలో చేరారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతి నిధి జొన్నల గడ్డ విజయబాబు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - వేమూరు : వేమూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో శుక్రవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. 164 మంది పరీక్ష రాయాల్సి ఉండగా వారిలో 15 మంది గైర్హాజ రయ్యారు, 149 మంది పరీక్ష రాశారు.

మహిళల లైంగిక వేధింపులకు అడ్డుకట్ట వేయాలి

-బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

విశాలాంధ్ర-ఒంగోలు: పశ్చిమ బెంగాల్ లో సందేశ్ ఖలిలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలు. మహిళలపై లైంగిక వేధింపులపై స్పందించని మమతా బెనర్జీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రకాశం జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ దగ్గర మహా ధర్నా నిర్వహించటం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు శివారెడ్డి మాట్లడుతూ పచ్చ మ బెంగాల్లో షాజహాన్ షేక్ అనే మాఫీయా డాన్ మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలు అరికట్టడంలో మమత బెనర్జీ పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. .బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగ య్యయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అనే పదం లోనే అది కాంగ్రెస్‌కాని,తృణమూల్ కాంగ్రెస్ కావచ్చు, వైఎస్సార్ కాంగ్రెస్ కావచ్చు, నేషనలిస్ట్ కాంగ్రెస్ కావచ్చు ఇవన్నీ ఒకే తాన్ లోముక్కలని ఈ పార్టీలన్నిటికి అవినీతి. భూకబ్జా లు. గూండాయిజం.మహిళలపై లైంగిక దాడులు సర్వ సాధారణమే ఇవన్నీ రూపాయి నాణేనికి బొమ్మ బొరుసు లాంటి వని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటు కన్వీనర్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులు శివాజీ యాదవ్, నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు తోగాంటి శ్రీనివాసరావు. ఉపాధ్య క్షులు రాయపాటి అజయ్. తిండి నారాయణరెడ్డి. కృష్ణవేణి,మోజీ, బాలకోటయ్య, ఆంజనేయులు, విజయారావు, సీతారామయ్య, అల్లరి రమయ్య,రాజ శేఖర్, దని శెట్టి రా ము,గుర్రం సత్యనారాయణ, గుర్రం సత్యనారాయణ,కాటా రాధాకృష్ణ మూర్తి,దామోదర్. నాయక్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతతోనే భద్రత

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడానికి, ఆర్థిక మోసాలను అరికట్టడానికి,ఆర్థిక నేరాలు ఇరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ ఫర్మేషన్, కర్నూలు వారి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సభ్యులు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ లతోపాటు డైరెక్టర్లు కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ డి. రాజగోపాల్ రెడ్డి, ఎం.వి కృష్ణారెడ్డి, వి.ఆర్.కె ప్రసాద్, డాక్టర్ చెన్నా కృష్ణారెడ్డి, జి.యల్ రమేష్బాబు, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్ కుమార్, కె.పవన్ కుమార్, పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ యమ్. శేషుకుమార్, కళాశాల ఇన్చార్జ్ డాస్ ఆర్.కె ప్రసాదు అభినందనలు తెలిపారు.

శంఖారావాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర- టంగుటూరు: టంగుటూరులోని స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టిడిపి, జనసేనా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికలలో టిడిపి,జనసేనా కార్యకర్తలు కలిసి పనిచేయాలని ఇరుపార్టీ కార్యకర్తల సమావేశం తెలుగుదేశంపార్టీ టంగుటూరు మండల అధ్యక్షులు కామని విజయ్ కుమార్ అధ్వర్యంలో ఏర్పాటుచేశారు. అలాగే 4వ తేది తెలుగుదేశం జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ శంఖారావం కార్యక్రమం టంగుటూరులో జరుగనున్న సంధర్భంగా విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేసారు. మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు నాగా శ్రీను, ఉపాధ్యక్షుడు పెరికల దయానందం, యస్సీసెల్ దర్శాశి బ్రహ్మానందం, మేడికొండ రవీంద్ర, టిడిపి జనసేనా కార్యకర్తలు పాల్గొన్నారు.

మెప్మా ఉద్యోగుల నూతన కార్యవర్గ నియామకం

విశాలాంధ్ర-చీమకుర్తి : ప్రకాశం జిల్లా మెప్మా ఉద్యోగుల నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగినది. ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్ గా కాటమాల రాణి, సెక్రటరీగా బొప్పరాజు వెంకట్, ట్రెజరర్ గా ఆలూరి చిరంజీవి, వైస్ ప్రెసిడెంట్ గా ఎ.ప్రసాద్, జాయింట్ సెక్రటరీ సి.హెచ్.రూపా లక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మెప్మా ఉద్యోగుల నూతన కార్యవర్గం ప్రకాశం జిల్లామెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ల రవికుమార్ ని ఒంగోలు మెప్మా కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

పిట్టలవానిపాలెం నూతన ఎంపీపీగా రామరాజు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెం నూతన ఎంపీపీగా దెందుకూరి సీతారామరాజు అలాగే వైస్ ఎంపీపీగా సింధు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.అనుకున్న మాట ప్రకారం శుక్రవారం ప్రస్తుత ఎంపీపీ బాజీ తన ఎంపీపీ పదవికి రాజీనామా చేసి వైస్ ఎంపీపీ అయిన సీతారామరాజుకు ఎంపీపీ బాధ్యతలు అప్పగించారు. నూతన ఎంపీపీ బాధ్యతలు చేపట్టిన సీతారామరాజుకు అలాగే వైస్ ఎంపీపీ గా బాధ్యతలు చేపట్టిన సింధుకు ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు అధికారులు, పలువురు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఉయ్యూరు లీలా శ్రీనివాస్ రెడ్డి, బాపట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మందే విజయ్ కుమార్, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.

కోన, సుధీర్‌పై ఆరోపణలు సరికాదు

విశాలాంధ్ర - కర్లపాలెం : ఎమ్మెల్యే కోన రఘుపతి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబుపై టీడీపీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ రాజు చేసిన పలు ఆరోపణలను సరికాదని దళిత ప్రజా ప్రతినిధులు ఎంపీపీ యారం వనజ, జిల్లా కార్యదర్శి మందపాటి పరమానందకుమార్, యాజలి సర్పంచ్ నాదెండ్ల భానుప్రసాద్, కత్తి రాజేష్, యారం ఇస్సాకు, సలగల ధరేంద్రలు తీవ్రంగా ఖండించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దళితులు బాగుపడితే చూడలేని పెత్తందారులు పోకడలు తగ్గించుకోకపోతే నియోజకవర్గం దళితుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

చిన్నదోర్నాలలో భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని చిన్న దోర్నాల గ్రామంలో నియోజకవర్గ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు భవిష్యత్తు గ్యారెంటీ,బాబు బాబు సూరిటి అనే కార్యక్రమాన్ని, ఆరు పథకాలు తెలుగుదేశం పార్టీ నాయకుడు మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ, నిర్వహించారు. షేక్ మాబు, మండల కన్వీనర్ ఎరువ మల్లికార్జునా రెడ్డి, మాజీ మండల కన్వీనర్ అంబటి వీరారెడ్డి,కొప్పుల వెంకట సుబ్బారెడ్డి,బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డ శేషాద్రి, చంటి, దేశ్ నాగేంద్రబాబు, ఈదర మల్లయ్య, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, షేక్ మంజూర్, రావిక్రింది సుబ్బా రత్నం, సుబ్బ రాయుడు,, చంటి, జనసేన అధ్యక్షుడు, మురలి, టిడిపి నాయకులు, రాజేంద్ర కుమార్, షేక్ మంజూరు భాష,సోమేపల్లి శేఖర్, షేక్ ఇస్మాయిల్, బాషా, చిన్న దోర్నాల గుండారెడ్డి యంగల్రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఓటర్ల జాబితాలో సవరణల కోసం వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి.ఈ.ఓ) ముఖేష్ కుమార్ మీనా పునరుద్ఘాటించారు. శుక్రవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.ఎస్.దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్. శ్రీలత హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ క్లెయిమ్ లో వారం రోజులు దాటినవి 6,200 ఉన్నాయని అన్నారు.

షెడ్యూల్డ్ కులాల

రాజ్యాంగ హక్కుల్ని కాలరాసేందుకే వర్గీకరణ చిచ్చు

-మనువాదుల ఉచ్చులో పడి ఎస్సీ రిజర్వేషన్లను ప్రమాదంలో పడేసిన మందకృష్ణ మాదిగ

-క్రిమిలేయర్ పేరుతో మాల, మాదిగలను అస్థిరపరచడమే ఆర్ఎస్ఎస్, బీజేపీ అజెండా

-మాల మహసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు

విశాలాంధ్ర-ఒంగోలు: షెడ్యూల్ కులాల హక్కుల్ని కాలరాసేందుకే ఆరిన వర్గీకరణ చిచ్చుని ఆర్ఎస్ఎస్, బిజెపిలు మళ్ళీ రగిలించాయని మాల మహసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఒంగోలులోని నీలం నాగేంద్రరావు (దళిత హక్కుల పరిరక్షణ సమితి) కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక మాలల సింహగర్జన పోస్టర్ ను వెంకటరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లెల వెంకటరావు మాట్లాడుతూ మంద కృష్ణ మనువాదుల ఉచ్చులో చిక్కుకుని, షెడ్యూల్డ్ కులాలు కూర్చున్న కొమ్మను నరుకుతున్నాడన్నారు. అంటరాని కులాల పట్ల మతోన్మాదుల కపట ప్రేమను అర్థం చేసుకోలేని మంద కృష్ణ, తన జాతి ప్రయోజనాలతో పాటు, దేశంలోని 1286 షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్లకు చేటు తెచ్చారన్నారు. ఎస్సీ ఎస్టీలను అణిచివేసేందుకు ఆర్ఎస్ఎస్, బిజెపిలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టుపై, ఎస్సీ రిజర్వేషన్లపై విషం చిమ్ముతూనే ఉన్నాయన్నారు.ఎస్సీ, ఎస్టీ యాక్టు దుర్వినియోగం అయిందనే పేరుతో, సుప్రీంకోర్టు 2017లో ఎస్సీ ఎస్టీ కేసుల్లో నిందితుల తక్షణ అరెస్టు కూడదని, ప్రాథమిక దర్యాప్తు తప్పనిసరని స్పష్టం చేస్తూ ఇచ్చిన తీర్పును వెంకట్రావు గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ చట్టాన్ని నీరుగార్చేందుకు నాడు, ఎస్సీ ఎస్టీ యాక్ట్ మేరకు నమోదయ్య కేసుల్లో దర్యాప్తుకు సంబంధించిన మార్గదర్శకాలను సుప్రీంకోర్టు జారీ చేసిందన్నారు. నేడు వర్గీకరణ అంశాన్ని సుప్రీంకోర్టు వేదికగా ముందుకు తెచ్చాయన్నారు. ఏడుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ల ఉనికిని ప్రశ్నించిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ వర్తింపజేసేల, రిజర్వేషన్ల వలన లబ్దిపొందిన కులాలు, కుటుంబాల వారు రిజర్వేషన్ల నుండి బయటకు వచ్చి జనరల్ కేటగిరీతో పోటీ పడాలి, అక్కడ ఎందుకు ఉంటారు?" అని జస్టిస్ విక్రమ్ నాథ్ ప్రశ్నించారన్నారు.క్రిమిలేయర్ తీసుకొచ్చి 100 కుటుంబాల మాలల రిజర్వేషన్ నుండి మినహాయిస్తే, 80 కుటుంబాల మాదిగలను కూడా రిజర్వేషన్ నుంచి తప్పిస్తారన్నారు. మాల కులానికి రిజర్వేషన్ తొలగిస్తే, మాదిగ కులానికి కూడా రిజర్వేషన్ తొలగిస్తారన్నారు. వర్గీకరణ ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సమస్య కాదని, బిజెపి, ఆర్ఎస్ఎస్ వర్గీకరణ కుట్రకు చట్టబద్ధత వస్తే, దేశవ్యాప్తంగా పలు కులాలకు రిజర్వేషన్లు లేకుండా చేస్తారన్నారు.

షెడ్యూల్ కులాల రాజ్యాంగ హక్కులకు ప్రతిబంధకంగా మారిన వర్గీకరణ కుట్రకు మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయాలన్నారు.దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, మనువాద మోడీ, అగ్రకుల జగన్ రెడ్డి పాలనలో దళితులపై ఆర్థిక అణిచివేత అమలవుతోందన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు వేలూరి శ్రీనివాసరావు, కాకుమాను రవి, దార్ల కోటేశ్వరరావు, మాధవ పాల్గొన్నారు.

పేదరికం నుంచి బయటపడేందుకు చదువు మార్గం

- కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బాపట్ల : పేదరికం నుండి బయటపడాలంటే చదువే ఏకైక మార్గమని గట్టిగా నమ్ముతున్న రాష్ట్ర ప్రభుత్వం పేదింటి పిల్లల ఉన్నతవిద్య కలలను నిజం చేస్తూ జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేస్తుందని కలెక్టర్ పి.రంజిత్ భాష పేర్కొన్నారు. శుక్రవారం 2023-24 త్రైమాసికానికి సంబంధించిన విద్యా దీవెన నిధులను విద్యార్థులు, తల్లుల సంయుక్త ఖాతాలో నేరుగా జమ చేసే కార్యక్రమాన్ని కృష్ణ జిల్లా పామర్రులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించగా బాపట్ల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష, జాయింట్ కలెక్టర్ సి హెచ్ శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సి,ఎస్టీ, బిసి, ఇబిసి, ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ కాపు వర్గాలకు చెందిన 29402 మంది విద్యార్థులకు సంబంధించిన 24 కోట్ల 82 లక్షల రూపాయలను విద్యార్థులు, తల్లుల సంయుక్త ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి అర్జున్ రావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి జె రాజ దిబోరా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రకాశం , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు వారధిగా నిలవాలి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన వాలంటీర్స్ కు వందనం కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి పాల్గొన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు మరియు సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున ఈ కార్యక్రమానికి హాజరైన వాలంటీర్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ వాలంటీర్లు జగన్మోహన్ రెడ్డికి ప్రజలకు వారధిగా నిలవాలని అన్నారు, మంత్రి మేరుగు నాగార్జున వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులను అందజేశారు. అనంతరం జగనన్న కాలనీలోని లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు,చీమకుర్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు కిస్టిపాటి శేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్రరావు, మాజీ చైర్మన్ చల్లా అంకులు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీలు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.

రెండు పొగాకు బ్యారన్లు దహనం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని రామగోపలపురంలో 20 లక్షల వరకు ఆస్తి నష్టం వెలిగండ్ల గ్రామానికి చెందిన అయినకోట రంగస్వామి, గొరిగే చౌడయ్య లకు చెందిన రెండు పొగాకు బేరన్ లు రామలింగాపురం గ్రామంలో అగ్నికి ఆహుతయ్యాయి. పొగాకు క్యూరింగ్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మంటలు ఒకదానితో ఒకటి కలిసి ఉన్న కారణంగా రెండు బ్యారన్లు దగ్ధం అయ్యాయి. ఈ ఘటనలో దాదాపు 20 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయం

విశాలాంధ్ర-కనిగిరి : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే స్వచ్ఛంద సేవా సంస్థలు చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయం బయట అనన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనన్య ఫౌండేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనన్య ఫౌండర్ ధనరాజు, వెంకటేష్, యశ్వంత్, నరసింహ, మెలం నారాయణ అభినందించారు. మాజీ అంజుమన్ ఇస్లామియా కమిటీ అధ్యక్షులు షేక్ లతీఫ్, బొట్టు శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యులు చింత శ్రీను, మన్సూర్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు బాపట్ల జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు : అమర్తలూరు, భట్టిప్రోలు, చిన్నగంజాం, ఇంకొల్లు, జె.పంగులూరు, కొరిశపాడు, నగరం, సంతమాగులూరు, చుండూరు

గమనిక : ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 96181 98627

విశాలాంధ్ర కార్యాలయం, సిబిజెడ్ చర్చి వెనుక, శృంగారపురం, బాపట్ల